GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in


# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 339 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం 01-08-2024 | పేజీలు : 3

## నూతన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు
# సీఎం రేవంత్ రెడ్డి స్వాగతం



**టీ మీడియా, జులై 31 ,హైదరాబాద్ :** తెలంగాణ నూతన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమానాశ్రయంలో స్వాగతం పలికారు. జిష్ణుదేవ్ వర్మ కాసేపట్లో గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. దీంతో శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న జిష్ణుదేవ్ వర్మకు సిఎం రేవంత్ రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ జితేందర్, త్రివిధ దళాల అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్ రావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.







# వాడీవేడిగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

- **రేవంత్ వ్యాఖ్యలపై సభలో మంటలు**
- **కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల మధ్య వార్**
- **పోడియం ముందు బైఠాయించిన మహిళా ఎమ్మెల్యేలు**
- **ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది మీరే**
- **సబితపై భట్టి ఫైర్**
- **కేటీఆర్ విమర్శలకు మంత్రుల కౌంటర్లు**

**టీ మీడియా, జులై 31,హైదరాబాద్ బ్యూరో :** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా జరుగుతున్నాయి. బుధవారం ద్రవ్యవినిమయ (బడ్జెట్) బిల్లుపై చర్చలతో అసెంబ్లీ దద్దరిల్లింది. బిల్లును ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. దీనిపై ఆసక్తకరంగా చర్చ ప్రారంభమైంది. చర్చలో భాగంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ కాంగ్రెస్‌పై విమర్శలతో దాడి చేశారు. దీనికు మంత్రులు దీటుగా కౌంటర్లు ఇచ్చారు.

**ఇలా అయితే పెట్టుబడులు రావు: కేటీఆర్**

అప్పులపై తప్పుడు ప్రచారం చేయొద్దని.. అలా చేస్తే రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందంటే ఎవరూ పెట్టుబడులు పెట్టబోరని.. కాంగ్రెస్ నేతలు పెరిగిన సంపదను దాచిపెట్టి అప్పుల గురించి మాత్రమే మాట్లాడటం సరికాదని ఎమ్మెల్యే కేటీఆర్ హితవు పలికారు. అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై ఆయన మాట్లాడారు. తెలంగాణను అప్పుల పాలు చేశారని కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టులోనే విరుద్ధ ప్రకటనలు ఉన్నాయన్నారు .

**కాంగ్రెస్‌పై విమర్శలు**

బడ్జెట్‌లో ఆరు గ్యారంటీలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం టాటా చెప్పిందని కేటీఆర్ విమర్శించారు. బిల్లుపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో కేటీఆర్ మాట్లాడారు. బీఆర్ఎస్ నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తుందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన గురించి మీరు ప్రస్తావించినప్పుడు గత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై తామెందుకు మాట్లాడకూడదని ప్రశ్నించారు. సీఎం సీటులోకి భట్టి వెళ్లాలని కోరారు. మంచి నిర్ణయాలకు బీఆర్ఎస్ ఎప్పుడూ మద్దతు ఇస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో అరచేతిలో స్వర్గం చూపించిందని, బడ్జెట్‌లో మాత్రం మోచేతికి బెల్లం పెట్టిందని రేవంత్ రెడ్డి సర్కార్‌పై నిప్పులు చెరిగారు

**ఏం మోసం చేశాం.. ఎవరిని ముంచామో ..?**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తనపై కక్ష ఎందుకని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. కేటీఆర్‌ను ఉద్దేశించి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు సరికాదన్నారు. 'నీ వెనుక కూర్చున్న అక్కలను నమ్ముకోవద్దు%ొ% మోసం చేస్తార'ని కేటీఆర్‌ను ఉద్దేశించి ముఖ్యమంత్రి అనడం సరికాదన్నారు. తాము ఏం మోసం చేశాం%ొ% ఎవరిని ముంచామో చెప్పాలన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వస్తే మంచి మనసుతో ఆయనను ఆహ్వానించానన్నారు.పార్టీలోకి రా తమ్ముడు%ొ% వస్తే ఈ పార్టీకి (కాంగ్రెస్) భవిష్యత్తులో ఆశాకిరణం అవుతావని రేవంత్ రెడ్డికి చెప్పింది తానే అన్నారు. ముఖ్యమంత్రివి అవుతావని కూడా రేవంత్ రెడ్డికి ఆనాడే చెప్పానన్నారు. అలా చెప్పలేదని గుండెమీద చేయి వేసుకొని చెప్పాలన్నారు. ఎన్నికల సమయంలో కూడా తనపై విమర్శలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రతిసారి తనను టార్గెట్ చేస్తున్నారని తనపై ఇంత కక్ష ఎందుకని ప్రశ్నించారు. ఓ ఆడబిడ్డపై ఇలాంటి మాటలు ఏమిటన్నారు. తమపై సీఎం చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి ఎక్కడి నుంచి వచ్చారు? ఏ పార్టీ నుంచి వచ్చారు? ఏ పార్టీలో నుంచి ఏ పార్టీలో చేరారు? అక్కడున్న వారు ఏ పార్టీ నుంచి ఏ పార్టీలోకి వెళ్లారో చర్చ పెట్టుకుందాం. కేసీఆర్ ఇంటి మీద వాలిన కాకి నా ఇంటిమీద వాలితే కాల్చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి సీఎం అయ్యారని అంటూ . మరి ఇప్పుడు కెసిఆర్ పార్టీ నుంచి చేర్చుకున్న వారిలో ఎంతమందిని కాల్చివేశారో రేవంతే సమాధానం చెప్పాలన్నారు.అంతకు ముందు సభలో రేవంత్ మాట్లాడుతూ, సబిత నన్ను ఆశీర్వదించిన మాట వాస్తవం , అక్కగా భావించే కాంగ్రెస్‌లోకి వచ్చా నన్నారు. అయితే సబిత నన్ను మోసం చేశారన్నారు . తనను మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేయమని చెప్పారని, అయితే తనకు టికెట్ వచ్చిన తర్వాత ఆమె బీఆర్ఎస్‌లో చేరారన్నారు. కేసీఆర్ మాయమాటలు నమ్మి తనను మోసంచేశారని,అందుకే తనను మోసం చేసిన సబితను నమ్మొద్దని కేటీఆర్‌కు హితవు చెప్పారు.

**ఖూనీ చేసింది మీరే :పై భట్టి ఫైర్**

పార్టీలు మారి, పరువు తీసి, మొత్తం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఇంకా ఆవేదన చెందుతున్నాం బాధపడుతున్నాం అంటే ఎట్లా అధ్యక్ష అని ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డిని ఉద్దేశించి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. అసెంబ్లీలో నేడు ఆయన మాట్లాడుతూ, ఏ మొహం పెట్టుకొని ఇంకా మాట్లాడుతున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సబితా ఇంద్రా రెడ్డి ని 2004 ముందు కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చారు. ఆ తర్వాత పార్టీ అధికారంలోకి రాగా ఆమెకు మంత్రి పదవిని ఇచ్చారు. 2009లో మళ్లీ టికెట్ ఇచ్చి మంచి పోర్ట్ పోలియోతో మంత్రిగా గౌరవించారు. దశాబ్ద కాలం పాటు అత్యంత ముఖ్యమైన మంత్రి పదవులు వారు అనుభవించారు. 2014లో కూడా వారికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చింది. అదృష్టమో దురదృష్టమో 2014లో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని కోల్పోయింది.అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పెద్ద హృదయంతో నన్ను ప్రతిపక్ష నేతగా నిర్ణయించింది. ఒక దళితుడిని ప్రతిపక్ష నేతగా ఈ రాష్ట్ర చరిత్రలో ఏ పార్టీ చేయలేదు.. మొట్టమొదటిసారి కాంగ్రెస్ పార్టీ చేసి అక్కడ కూర్చోబెట్టింది. .మీ అధికారం కోసం మీ స్వార్థం కోసం నాకు ఎల్ఓపి లేకుండా చేయడం కోసం టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇవాళ మీరు ఆందోళన చెందుతున్నారు ఆవేదన చెందుతున్నారంటే అర్థం లేదు.. ఆవేదన చెందాల్సింది ఆందోళన చెందాల్సింది ఎవరు అధ్యక్ష మీరే చెప్పండంటూ భట్టి కోరారు.

**ద్రవ్య వినిమయ బిల్లుకు ఆమోదం**

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేడు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ద్రవ్య వినిమయ బిల్లుకు అసెంబ్లీ ఆమోద ముద్ర వేసింది.. కాగా రేవంత్ చేసిన వ్యాఖ్యాలపై సభలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన వ్యక్తం చేస్తున్న సమయంలో సభలో గందరగోళం ఏర్పడింది.. ఈ బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన, నిరసనల మధ్యే ద్రవ్య వినిమయ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ సభను రేపటికి వాయిదా వేశారు.

# కులంపై తీవ్ర దుమారం రేపిన అనురాగ్ ఠాకూర్ వ్యాఖ్యలు



**టీ మీడియా, జులై 31, న్యూఢిల్లీ :** లోక్‌సభలో కులగణన తీవ్ర దురమారం రేపింది. మంగళవారం సభలో బిజెపి ఎంపి అనురాగ్ ఠాకూర్ పరోక్షంగా కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీనుద్దేశించి 'తమది ఏ కులమో కూడా తెలియని వారు కులగణన కోరుతున్నారు.' అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై పలువురు రాజకీయ నేతలు విమర్శించారు. బుధవారం అనురాగ్ ఠాకూర్ వ్యాఖ్యలనుద్దేశించి ఎస్‌పి చీఫ్, ఎంపి అఖిలేష్ యాదవ్ సభలో ఇతరుల కులాన్ని గురించి ఎలా అడుగుతారు? అని మండిపడ్డారు. కులం గురించి అనురాగ్ ఠాకూర్ అనుచిత వ్యాఖ్యలు చేయటం ఆమోదయోగ్యం కాదని ఆయన విమర్శించారు. అయితే అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యలను అనురాగ్ ఠాకూర్ తిప్పికొట్టారు. ఈమేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో రెండు వీడియోలను పోస్టు చేశారు. ఒక వీడియోలో అఖిలేష్‌ను ఓ జర్నలిస్టు అతని కులం ఏంటీ? అని అడుగుతారు. మరో వీడియోలో లోక్‌సభలో కులం అంశంపై ప్రసంగిస్తారు. ఈ వీడియోలకు మీరు (అఖిలేష్ యాదవ్) ఎలా కులం గురించి అడుగుతారు? అని కామెంట్ చేశారు.కాగా, అనురాగ్ ఠాగూర్ వ్యాఖ్యలపై శివసేన (యుబిటి) నేత అనిల్ దేశారు బుధవారం స్పందించారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పార్లమెంట్స్‌లో ముందుకొచ్చిన కులం అంశం రాజ్యాంగబద్ధంగా అభ్యంతరకరమైనవి. అనురాగ్ ఠాకూర్ సైతం ఇలాంటి వ్యాఖ్యలు చేయడం, ఈ వ్యాఖ్యలపై నిరసనలు చేయడం సహజమైనవే. రాజకీయాలతో సంబంధం లేనివారు సైతం ఇలాంటి అంశాల్ని లేవనెత్తుతున్నారు. ఇలాంటి అంశాలు పార్లమెంట్‌లో ఎందుకు ప్రస్తావనకు వస్తున్నాయని విస్మయం వ్యక్తం చేశారు.

# తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ

## -ప్రమాణం చేయించిన హైకోర్టు సీజే



**టీ మీడియా, జులై 31 ,హైదరాబాద్ :** తెలంగాణ గవర్నర్‌గా ప్రమాణం చేశారు జిష్ణుదేవ్ వర్మ. రాజ్‌భవన్ వేదికగా తెలంగాణ రాష్ట్రానికి నాలుగోవ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. త్రిపురకు చెందిన జిష్ణుదేవ్ వర్మ%ొ% తెలంగాణ రాష్ట్రానికి నాలుగవ గవర్నర్‌గా ప్రమాణం చేశారు. రాజ్‌భవన్ వేదికగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే.. జిష్ణుదేవ్ వర్మతో ప్రమాణం చేయించారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, బీజేపీ నుంచి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో పాటు పలువురు నేతలు హాజరయ్యారు.అంతకుముందు హైదరాబాద్ చేరుకున్న గవర్నర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి ఘనస్వాగతం పలికారు. అధికారులతో కలిసి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో గవర్నర్‌ను రిసీవ్ చేసుకున్నారు. శాలువా కప్పి, పుష్ప గుచ్ఛం అందజేశారు. అనంతరం సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు గవర్నర్. అనంతరం పలువురు కిషన్ రెడ్డి సహా మంత్రులు గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.ఇక 1957 ఆగస్టు 15న త్రిపురలోని రాజకుటుంబంలో జన్మించారు జిష్ణుదేవ్ వర్మ. రామ జన్మభూమి ఉద్యమ సమయం1990లో ఆయన బీజేపీలో చేరారు. అప్పటి నుంచి పార్టీకి విధేయుడిగా ఉంటూ వస్తున్నారు. 2018 నుంచి 2023 వరకు త్రిపుర డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వర్తించారు. త్రిపుర ప్రభుత్వంలో మంత్రిగానూ ఆయన సేవలందించారు. విద్యుత్, గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్, ఆర్థిక, ప్రణాళిక, సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణ శాఖల బాధ్యతలను నిర్వర్తించారు. అంతేకాదు బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్‌గా పనిచేశారు జిష్ణుదేవ్ వర్మ. ఇక గత సంవత్సరం జరిగిన త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు. తాజాగా బీజేపీ నేతృత్వం లోని కేంద్ర సర్కారు గవర్నర్ పదవిని కట్టబెట్టింది.

# వయనాడ్‌కి ఊహించని దెబ్బ

## -48 గంటల్లోనే 572 మి.మీ వర్షపాతం



**టీ మీడియా, జులై 31, వయనాడ్ :** కేరళలో గడచిన 48 గంటల్లో వాతావరణశాఖ అంచనాకు మించి వర్షపాతం నమోదైంది. దీంతో అక్కడ పెనువిషాదం చోటు చేసుకుంది. భారీ వర్షాలు కురిసి కొండచరియలు విరిగిపడి వందలాదిమంది మృతి చెందారు. మరెంతోమందికి తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం సంభవించిన ఈ విపత్తు వల్ల బుధవారం కూడా శిథిలాల కింద పడి ఉన్న మృతదేహాలను వెలికితీసేందుకు రెస్క్యూ బృందాలు ప్రయత్నిస్తూనే వున్నాయి. సోమవారం రాత్రికి వర్షం తగ్గుముఖం పట్టినా%ొ% మంగళవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి కేరళ అతలాకుతలమైంది. మంగళవారం ఉదయం 8.30 గంటలకు గడచిన 24 గంటల్లో అత్యధికంగా 409 మిల్లీమీటర్ల వర్షం కురిసిందని వయనాడ్‌లోని తెట్టమల వాతావరణ స్టేషన్ తెలిపింది. అదే సమయంలో కేరళలోని వడక్కనెచెరిలో కూడా 340 మి.మీ వర్షపాతం నమోదైంది. బహుశా నైరుతి రుతుపవనాల సీజన్ ప్రారంభమైన రెండు నెలల్లో కేరళలో కురిసిన అత్యంత భారీ వర్షాల్లో మంగళవారం నమోదైన వర్షపాతం కూడా ఒకటని ఐఎండి తెలిపింది.

కాగా, ఈ ఘటనపై ఆ రాష్ట్ర సిఎం పినరయ్ విజయన్ మీడియాతో మాట్లాడుతూ%ొ% 'ప్రమాదం సంభవించిన ప్రాంతంలో 64 మి.మీ నుంచి 204 మి.మీ (ఆరెంజ్ అలర్ట్ వర్షపాతం) నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) సోమవారం అంచనా వేసింది. అయితే ఐఎండి అంచనాకు మించి అక్కడ భారీ వర్షం కురిసింది. మొదటి 24 గంటల్లో 200 మి.మీ, ఆ తర్వాతి 24 గంటల్లో 372 మి.మీ వర్షం కురిసింది. అంటే కేవలం 48 గంటల్లో మొత్తం 572 మి.మీ వర్షం కురిసింది' అని ఆయన అన్నారు.

ఈ ఘటనపై తిరువనంతపురం ఐఎండి డైరెక్టర్ నీతా కె.గోపాల్ మీడియాతో మాట్లాడుతూ%ొ% 'ఈ ప్రాంతంలో వర్షపాతం ఈ స్థాయిలో నమోదవుతుందని మేము ఊహించలేదు. ఉత్తర కేరళలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని ముందే ఊహించాము. కానీ వయనాడ్‌లో ఊహించని రీతిలో వర్షపాతం నమోదైంది. సోమవారం రాత్రి కురిసిన అత్యధిక వర్షపాతమే ఇంతటి విపత్తుకు దారితీసింది. తీరప్రాంత రాష్ట్రాలలోని వివిధ సముద్ర కారకాల ప్రభావం కారణంగా రాత్రి, తెల్లవారుజామున అధిక తీవ్రతతో కూడిన వర్షపాతం సంభవిస్తుంది. కేరళలో కురిసిన వర్షపాతం, ప్రత్యేకించి రాత్రి సమయాల్లో కురిసే వర్షాన్ని అంచనా వేయడానికి, విశ్లేషించడానికి ఇది దోహదపడుతుంది' అని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా రాబోయే రెండు మూడురోజులు కేరళలో వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మలప్పురం నుండి కాసర్‌గోడ్ వరకు ఐదు జిల్లాలకు ఐఎండి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. కాగా, ఎర్నాకులం, ఇడుక్కి, త్రిస్కూర్, పాలక్కాడ్ నాలుగు జిల్లాలకు ఐఎండి ఎల్లో అలర్ట్ ప్రకటించింది.

# చిరుత సంచారంతో ప్రజలు బెంబేలు.

- ప్రాణ నష్టం జరిగితే అటవీ శాఖ అధికారులదే బాధ్యత...గ్రామస్తులు.
- చిరుతను బంధించేందుకు చర్యలు తీసుకోరా..?
- చరవాణి ద్వారా సంప్రదిస్తే స్పందించని మహానంది అటవీ అధికారులు, సిబ్బంది...?.



**టీ మీడియా, జూలై 31, మహానంది:** మహానంది గ్రామ శివార్లలో, పరిసరాల్లో చిరుత పులి సంచారం గ్రామస్తులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తుంది. మహానంది గ్రామ శివార్లలో సోమవారం, మంగళవారం రాత్రి సమయాల్లో చిరుత సంచరించి, గ్రామస్తుల పెంపుడు జీవాలను పట్టుకొని వెళ్లిందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. సుమారు గత రెండు నెలలుగా చిరుత సంచారంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనలకు గురి అవుతున్నారు.గత నాలుగు రోజుల క్రితం నుండి మహానంది గ్రామ శివారులోని ఈశ్వర్ నగర్ కాలనీ చివరి లైన్ లో మళ్లీ చిరుత రాత్రి సమయాల్లో సంచరించి అక్కడ నివాసం ఉంటున్న వారి ఇండ్లలోని మేకలు, కుక్కలను తీసుకుని వెళుతుంది. ఆ ప్రాంత ప్రజలు గుంపులుగా చేరి కేకలు వేయడం తో చిరుత అడవిలోకి పారిపోయిందని గ్రామస్తులు తెలిపారు. ఈ ప్రాంతం ప్రజలు గత 20 రోజులుగా కంటి నిండా కునుకు లేకుండా రాత్రి సమయాల్లో పిల్లాపాపలతో బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ చిరుత సంచారం గూర్చి మహానంది అటవీ శాఖ ఎఫ్. బి .ఓ. అధికారికి ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోన్ ఎత్తకపోగా, ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అక్కడి ప్రజల నెంబర్లు బ్లాక్లిస్టులో పెట్టారని ప్రజలు వాపోతున్నారు. మా ప్రాణాలకు చిరుత వల్ల హాని జరిగితే దానికి అటవీశాఖ రేంజర్, అధికారులే కారణం అవుతారని గ్రామస్తులు అంటున్న పరిస్థితి. ఈ ప్రాంతమంతా అడవి ప్రాంతం ను ఆనుకొని ఉన్నందున చిరుత సంచరిస్తుందని అటవీ శాఖ ఉన్నతాధికారి కొట్టిపారేస్తున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. ఎవరికో ఒకరికి ప్రాణహాని జరిగితే గాని, చిరుతను బదించేందుకు చర్యలు తీసుకోరాఅని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. అటవీ శాఖ అధికారులు మాత్రం చిరుతను బంధించేందుకు ఇటువంటి చర్యలు తీసుకోవడం లేదు. మహానంది క్షేత్ర పరిసరాల్లో,గ్రామ శివార్లలో గత రెండు నెలలుగా చిరుతపులి సంచారంతో ,ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు. మహానంది క్షేత్ర పరిసరాలలో చిరుతపులి సంచరిస్తున్న,అటవీ శాఖ అధికారులుపులిని బంధించడంలో అలసత్వం ఎందుకు వహిస్తున్నారో, అని ప్రజలు, భక్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు చొరవ తీసుకొని, చిరుతను స్పందించే విషయం గూర్చి అటవీ శాఖ అధికారులతో చర్చించి, త్వరితగతిన చిరుతను పట్టుకొనే చర్యలు చేపట్టి భక్తులను, గ్రామస్తులను చిరుత భారీ నుండి కాపాడాలని కోరుతున్నారు.

# మార్కెట్ ను సద్వినియోగం చేసుకోవాలి

ం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**టీ మీడియా, జులై 31, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా కోట్ల రూపాయలు వెచ్చించి అన్ని సదుపాయాలతో నిర్మించిన ఆధునిక సమీకృత మార్కెట్, వే సైడ్ మార్కెట్ భవనాలను ఉపయోగంలోకి తెచ్చేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు.బుధవారం ఉదయం పెబ్బేరు రోడ్డులో 1.6 ఎకరాల స్థలంలో రూ. 2.80 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆధునిక వే సైడ్ మార్కెట్ ను అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి పరిశీలించారు. 78 షాపుల తో పాటు మరుగుదొడ్లు, క్యాంటీన్, తాగు నీరు, ఫ్యాన్ లు, పిల్లలు ఆదుకునేందుకు ఆట స్థలం వంటి సకల సదుపాయాలతో నిర్మించిన వే సైడ్ మార్కెట్ ను సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ శాఖ అధికారి, మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. హెూల్ సేల్ కూరగాయలు అమ్మే వ్యాపారులు, రైతులు స్వయంగా పండించిన కూరగాయలు, పళ్ళు అమ్ముకునే వారికి ఈ వే సైడ్ మార్కెట్ లో ఉచితంగా షాపులు కేటాయించాలని సూచించారు. ఇక నుండి వనపర్తి పట్టణంలో రోడ్డు పక్కన హోల్ సెల్ కూరగాయలు అమ్మడానికి వీలు లేదని, కూరగాయలు అమ్మే సంఘాల వారితో మాట్లాడి వే సైడ్ మార్కెట్ కు తరలించాలని చెప్పారు. వాచ్ మెన్ తో పాటు, ఎప్పటికప్పుడు పరిసరాలు శుభ్రం చేసేందుకు లేబర్ ను పెట్టాల్సిందిగా మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. అనంతరం పట్టణంలో రూ. 19.50 కోట్ల వ్యయంతో 2.4 ఎకరాల స్థలంలో అత్యాధునికమైన పద్ధతిలో నిర్మించిన సమీకృత మార్కెట్ భవనాన్ని సందర్శించారు. కూరగాయలు, పళ్ళు రిటైల్ గా అమ్మే వ్యాపారులకు ఈ షాపులు ఉచితంగా కేటాయించాలని అధికారులను ఆదేశించారు. మటన్, చికెన్ వ్యాపారస్తులు బయట అమ్ముకోకుండ సమీకృత మార్కెట్ లో అన్ని సదుపాయాలతో నిర్మించిన షాపులను కేటాయించాలని సూచించారు. అదేవిధంగా దాదాపు 81 షాపులు ఉన్నాయని వాటిని మార్కెట్ విలువ ఆధారంగా ఆయా వ్యాపారాలు చేసుకునేందుకు షాపులు అగ్రిమెంట్ చేసుకొని కేటాయించాలసి ఆదేశించారు. అదేవిధంగా సూపర్ మార్కెట్ ఏర్పాటుకు చాలా అనువైన సదుపాయాలు ఉన్నందున ఆసక్తి ఉన్న సూపర్ మార్కెట్ వ్యాపారులకు రెంటల్ బెస్ అగ్రిమెంట్ చేసుకొని ఇవ్వాల్సిందిగా సూచించారు.

కూరగాయలు అమ్మే వ్యాపారులు, పళ్ళు అమ్మే వారు, రోడ్డు పై వ్యాపారాలు చేసే వారితో మాట్లాడి వారికి అవసరమైన షాపులు కేటాయించి సమీకృత మార్కెట్ ను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. సురవరం సాహితీ కళాభవన్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ అందులో అవసరమైన ఫర్నిచర్, ఇతర సదుపాయాల ఏర్పాటుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్,మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ రాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, ఇతర అధికారులు, సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఉద్యోగికి చేసిన సేవలే కీర్తి కిరీటాలు

-డాక్టర్ వెంకటరెడ్డి...



**టీ మీడియా, జూలై 31, మహానంది:** ఉద్యోగికి చేసిన సేవలే కీర్తి కిరీటాలు అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వెంకటరెడ్డి అన్నారు.బుధవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సి హెచ్ ఓ గా ఐదు సంవత్సరాలు పనిచేస్తూ పదవీ విరమణ పొందిన పెంచలమ్మను ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాలను కాస్త మకౌ ఎన్ నువ్వుఅనుగుణంగా విధి నిర్వాణలో, నిబద్ధత, నిజాయితీతో చేసిన సేవలు ఎప్పటికీ కీర్తింపబడతాయన్నారు. పదవి విరమణ చేస్తున్న పెంచలమ్మకు శేష జీవితాన్ని సంతోషంగా గడపాలని, భవిష్యత్తులో ఏ విధమైన సహాయం కావాలన్నా తమను సంప్రదించాలని తెలియజేశారు.అనంతరం ఆమెకు బంగారు ఉంగరాన్ని కానుకగా సమర్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దినేష్ రెడ్డి, డాక్టర్ వందన, ఎంపీహెచ్ ఈవో హుస్సేన్ రెడ్డి, ఫార్మటిస్ట్ సుధాకర్, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో ముద్దాయికి ఉరి శిక్ష

**టీ మీడియా, జులై 31 ,హైదరాబాద్ :** తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెలువడించింది. బాలికపై అత్యాచారం కేసులో దోషికి ఉరి శిక్ష విధిస్తూ బుధవారం తీర్పు చెప్పింది. 2018లో నార్సింగిలో నాలుగున్నరేళ్ల బాలికపై దినేష్ అత్యాచారం చేసి, ఆపై హత్య చేశాడు. ఈ కేసులో 2021లోనే రంగారెడ్డి కోర్టు దోషికి ఉరిశిక్ష విధించింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ నిందితుడు హైకోర్టును ఆశ్రయించాడు. ఇవాళ ఆ పిటిషన్‌పై విచారణ జరగ్గా రంగారెడ్డి కోర్టు తీర్పును రాష్ట్ర హైకోర్టు సమర్థించింది. కాగా, బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన యువకుడు సెంట్రింగ్ పనిచేసే కార్మికుడిగా పోలీసులు గుర్తించారు.




# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు




**టీ మీడియా, జులై 31, పెద్ద దోర్నాల :**మండలం, గంటవానిపల్లి చెరువు వద్ద బంధం బావి గిరిజనగూడానికి చెందిన కుడుముల రాజు కొండయ్య (26)అనే వ్యక్తిని ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా లారీ ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి గాయపడిన రాజు కొండయ్యను హుటాహుటిన పెద్ద దోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, తల వెనుక భాగము తీవ్ర గాయాలు కాగా, కుడికాలు విరిగింది, పెద్దదోర్నాలలో ప్రభుత్వ వైద్యులు వైద్య సేవలు అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం మార్కాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు, గాయపడిన రాజు కొండయ్య గంటవానిపల్లి పొలాల వద్ద కాపలాదారుడుగా ఉన్న నేపథ్యంలో పొలాలకు పురుగుమందు కొనేందుకు దోర్నాల వైపు వస్తుండగా దోర్నాల నుండి కర్నూలు వైపు వెళ్తున్న లారీ గంటవాని పల్లె వద్ద ద్విచక్ర వాహనంపై వెళ్తున్న కుడుముల రాజు కొండయ్యను బలంగా ఢీకొనటంతో ఈ రోడ్డు ప్రమాదం జరిగింది, గాయపడిన కుడుముల రాజు కొండయ్యకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు, వారిలో ఇద్దరు మగ పిల్లలు ఒక ఆడపిల్ల ఉన్నట్లు సమాచారం పెద్దదోర్నాల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు,

## బాధితురాలు సిరి చికిత్సకు అండగా నీడ

**టీ మీడియా, జులై 31, గోదావరిఖని ప్రతినిధి:**రెండు కిడ్నీలు చెడిపోయిన చిన్నారి సిరి చికిత్సకు నీడ అండగా నిలిచింది. ఎన్టీపీసీ జంగాలపల్లికి చెందిన సిరి స్థానిక ప్రభుత్వ బాలికల కళాశాలలో ఒక్కరోజు కూడా కాలేజ్ వెళ్ళకుండా సీఈసీ గ్రూప్ లో 1000 కి 927 మార్కులు సాధించి%శీ%ది. కళాశాలకు వెళ్లకపోవడానికి గల కారణం తన రెండు కిడ్నీలు పాడవడం. సిరి 12 ఏళ్ల వయసులో 'ఆటో ఇమ్యూన్' వ్యాధి బారిన పడడంతో రెండు కిడ్నీలు కోల్పోయింది. నిరుపేద కుటుంబం నాన్న సెంట్రింగ్ పని చేస్తూ కుటుంబాన్ని పోషించేవారు. డాక్టర్లు దయాలసిస్ అవసరం అని చెప్పడంతో తల్లిదండ్రులు చాలా అప్పులు చేసి ఆరోజు నుండి ఇప్పటివరకు క్రమం తప్పకుండా వారానికి రెండుసార్లు దయాలసిస్ చేయిస్తున్నారు. వీరి దీనగాద తెలుసుకున్న నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్ నీడ మన రూ.100 సమాజం కోసం గ్రూప్ నుండి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా నీడ అధ్యక్షులు మాట్లాడుతూ ఇన్ని ఆనారోగ్య సమస్యలను అనుభవిస్తూ కాలేజ్ వెళ్లలేక చదువుపై ఆసక్తి ఉన్న సిరి పరిస్థితిని అర్థం చేసుకున్న ప్రిన్సిపాల్ అధ్యాపకులు తోటి విద్యార్థులు చదువు పరంగా సందేహాలను తీరుస్తూ సహకరించేవారు. శరీరం సహకరించకపోయినా కష్టపడి చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గర్వించదగ్గ మార్కులు తెచ్చుకొని కళాశాల టాపర్ గా నిలిచింది. ఇప్పుడు అదృష్టంతో ఒక కిడ్నీ అందుబాటులో ఉంది ఆ కిడ్నీ తనకి అమర్చడానికి రూ.15 నుండి రూ.20 లక్షల వరకు ఆపరేషన్ కి ఖర్చవుతుందని డాక్టర్లు చెప్పారు. ప్రతి ఒక్కరు మి వంతు సహాయం చేసి సిరి ఆరోగ్యం కుదుట పడేలా చేయాలనీ కోరారు. సిరికి సహాయం చేసే వారు వారి తల్లి తండ్రుల సెల్ 9959059795 నంబర్ కు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ విద్యానికేతన్ సూర్యదేవరా జ్యోతి, బెండె నాగభూషణ్ గౌడ్, సదానందం, జలీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ సన్మాన సభ



**టీ మీడియా, జులై 31 ,పెద్ద దోర్నాల :**పెద్ద దోర్నాల మండల విద్యాశాఖ తరుపున పదవి విరమణ చేయుచున్న మండలం లో అయినముక్కల బిసి, పాఠశాలలో పనిచేయుచున్న చిట్యాల. రామసుబ్బారెడ్డి ఎల్ ఎఫ్ ఎల్, హెచ్ఎం,అలాగే తిమ్మాపురం మెయిన్ పాఠశాలలో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం,గా పనిచేయుచున్న భవనం. సత్యనారాయణ రెడ్డి . పదవి విరమణ చేయుచున్నారు వారిని మండల విద్యాశాఖ అధికారులు బి. మస్తాన్ నాయక్ .. ఎం . కొండలరావు మండల విద్యాశాఖ తరుపున సన్మానం చేశారు ఈ కార్యక్రమం లో దోర్నాల హై స్కూల్ హెడ్మాస్టర్ . స్ . నారాయణ రెడ్డి. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొమ్మలాపురం రామచంద్రకోట ప్రధానోపాధ్యాయులు మోహంతు నాయక్ ..ఝాన్సీ లక్ష్మి బాయ్ మరియు మండల ప్రధానోపాధ్యాయులు పాల్గొని వారి సేవలు గురించి కొనియాడారు.

## విద్యార్థులు మత్తు మాదక ద్రవ్యాల జోలికి పోకుండా నిఘా ఉంచాలి

ంఅదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**టీ మీడియా, జులై 31,వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా విద్యార్థులు మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల జోలికి పోకుండా అవగాహనతో పాటు నిఘా ఉంచాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సూచించారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి నార్కోటిక్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో యాంటి డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి సమావేశాలు నిర్వహించాలని సూచించారు. అన్ని సంక్షేమ హాస్టళ్లలో, గురుకుల, కే.జి.బి.వి ల్లో కమిటీ ద్వారా అవగాహన కల్పించడంతో పాటు నిఘా పెట్టాలన్నారు. పోలీస్ శాఖ ద్వారా మత్తు పదార్థాలను గుర్తించి శునకాలతో తనిఖీ చేయించాలని పోలీస్ శాఖను సూచించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఇప్పటి వరకు ఉన్న గంజాయి సాగు కేసులపై వివరాలు అడిగారు.ఎక్కడైనా మాదక ద్రవ్యాల ఉత్పత్తి కానీ వాడకం కానీ జరిగినట్లు తెలిస్తే 8712671111 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం వాటి అనర్థాల పై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం . నగేష్, ఆర్డీఓ పద్మావతి, అడిషనల్ ఎస్పీ తేజావత్ రామదాసు నాయక్, విద్యా శాఖ అధికారి గోవిందరాజులు, సంక్షేమ శాఖ అధికారులు, డ్రగ్ ఇన్స్పెక్టర్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# గరిష్టస్థాయికి శ్రీశైలం నీటి మట్టం

-ఎనిమిది గేట్ల ద్వారా దిగువకు విడుదల



**టీ మీడియా, జులై 31 ,శ్రీశైలం :** ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం తగ్గింది. మంగళవారం రాత్రి తొమ్మిది గంటల నుంచి బుధవారం ఉదయం 11 గంటల వరకు పదిగేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేశారు. ఉదయం 12 గంటల నుంచి ఎనిమిది గేట్లను పది అడుగుల మేర ఎత్తి దిగువకు 2,23,768 లక్షల క్యూసెక్కుల నీటిని అధికారులు బుధవారం విడుదల చేశారు. మూడు గంటల సమయానికి ఎగువ జూరాల నుంచి 2,77,285 లక్షల క్యూసెక్కులు, తుంగభద్ర నుంచి 16,256 వేల క్యూసెక్కులు కలిపి 2,93,813 లక్షల క్యూసెక్కుకుల నీరు శ్రీశైలానికి చేరింది. అదే సమయానికి జలాశయ నీటిమట్టం గరిష్ట స్థాయికి అంటే 885 అడుగులకు గాను ప్రస్తుతం 884.50 అడుగులకు చేరింది. నీటి నిల్వ సామర్థ్యం 215 టిఎంసిలకుగాను 212.9198 టిఎంసిలుగా నమోదైంది. కుడిగట్టు జల విద్యుత్తు కేంద్రంలో గడిచిన 24 గంటల్లో 24,917 వేల క్యూసెక్కుల నీటితో 14.586 మిలియన్ యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తిని, ఎడమ గట్టు భూగర్భ జలవిద్యుత్తు కేంద్రంలో 35,315 వేల క్యూసెక్కుల నీటితో 17.667 మిలియన్ యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తిని చేస్తూ దిగువ నాగార్జున సాగర్‌కు 60,232 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు 24,083 క్యూసెక్కులు, మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ 1600 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. దిగువ సాగర్‌కు 2,84,000 లక్షల క్యూసెక్కులు విడుదల చేశారు. జలాశయం నుంచి మొత్తం 3,09,683లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

## ఎర్రకోటలో జరిగే స్వాతంత్ర్య వేడుకలకు విద్యార్థికి ఆహ్వానం



**టీ మీడియా, జులై 31 జన్నారం:** ఢిల్లీలోని ఎర్రకోటలో ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కిష్టాపూర్ హైస్కూల్ విద్యార్థి రాథోడ్ విష్ణువర్ధన్ కు ఆహ్వానం వచ్చింది. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ భారత్ ప్రేరణ పోటీలు గత ఏప్రిల్ 9,10 తేదీల్లో ఇంటర్ ప్రభుత్వ కేంద్రీయ విద్యాలయాలకు, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు జిల్లా స్థాయి పోటీ నిర్వహించారు.ఆ పోటీల్లో మండలంలోని కిష్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి విష్ణువర్ధన్ ఎంపికయ్యారు. అనంతరం ఆ విద్యార్థి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని యావత్తు తెలంగాణ రాష్ట్రం నుండి బాలుర విభాగంలో గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో నిర్వహించిన జాతీయ విద్యాసదస్సుకు ఎంపికై, జులై 27 నుండి ఆగస్టు 3 వరకు ఆ సదస్సులో పాల్గొనే అవకాశం పొందాడు. ఆ విద్యార్థి ఢిల్లీ ఎర్రకోటలో ఆగస్టు 15న జరిగే భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనే అవకాశం దక్కింది. ఈ మేరకు ఆ విద్యార్థికి ఆహ్వాన లేఖ బుధవారం పాఠశాలకు వచ్చింది.ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం రాజన్న, సీనియర్ ఉపాధ్యాయుడు దముక కమలాకర్ మాట్లాడుతూ%ొ%. తమ పాఠశాల విద్యార్థికి వచ్చే స్వాతంత్ర వేడుకల్లో ఎర్రకోటలో పాల్గొనడానికి ఆహ్వానం రావడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. మారుమూల ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో గల్లీ నుండి ఢిల్లీ వరకు పేరు తెస్తున్న విద్యార్థికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, సెక్టోరియల్ ఆఫీసర్ సత్యనారాయణమూర్తి, మండల విద్యాధికారి విజయ్ కుమార్, ఏఏపీసీ చైర్మన్ మంగ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

## తెలంగాణలో ఐదు రోజుల పాటు భారీ వర్షాలు..!



**టీ మీడియా, జులై 31, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో రాగల నాలుగైదు రోజుల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. రాగల మూడురోజుల్లో స్థిరమైన ఉపరితల గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్లు వీచే అవకాశం ఉందని చెప్పింది. బుధవారం నుంచి గురువారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ, జనగాం, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి జిల్లాల్లో గాలులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని తెలిపింది. గురువారం నుంచి శుక్రవారం వరకు పలుచోట్ల మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయని పేర్కొంది. ఆగస్టు 3న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ గాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పింది. అలాగే, ఆగస్టు 5న రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది.

## బాధితులను పరామర్శించిన జిఎం



**టీ మీడియా,జులై 31, గోదావరిఖని ప్రతినిధి:** ఆర్.జి-1 ఏరియా రెండవ గని ప్రమాదంలో గాయపడిన కార్మికులను బుధవారం హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముగ్గురు కార్మికులు సంపత్ కుమార్, శంకర్, నోయల్ ల ను ఆర్. జీ-1, జీఎం చింతల శ్రీనివాస్ పరామర్శించారు. ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని అన్నారు. వారి కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి భరోసానిచ్చారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.

## కోచింగ్ సెంటర్ల నియంత్రణకు కొత్త చట్టం

-మంత్రి అతిశీ

-30 బేస్‌మెంట్లు సీలు, 200 మందికి నోటీసులు



**టీ మీడియా, జులై 31,ఢిల్లీ :** ఇటీవల ఢిల్లీలోని రాజేంద్రనగర్ ఉన్న రావూస్ సివిల్స్ కోచింగ్ సెంటర్ బేస్మెంట్‌లోకి వరద నీరు పోటెత్తిన ఘటనలో ముగ్గురు అభ్యర్థులు మతిచెందిన విషయంతెలిసిందే. ఈ ఘటనపై స్పందిచిన రాష్ట్ర మంత్రి అతిశీ ఢిల్లీలోని కోచింగ్ సెంటర్లను నియంత్రించేందుకు ప్రత్యేక చట్టం తీసుకువస్తామని తెలిపారు. ఈ చట్టం రూపకల్పన కోసం ప్రభుత్వ అధికారులు, పలు కోచింగ్ సెంటర్లలోని విద్యార్థులతో ఓ కమిటిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం తీసుకవచ్చే చట్టంలో మౌలిక వసతులు, టీచర్ల విద్యార్హత, ఫీజు నిబంధనలు, తప్పుదోవ పట్టించే కోచింగ్ సెంటర్ల ప్రకటనలకు సంబంధించిన నిబంధనలు ఈ చట్టంలో ఉంటాయని తెలిపారు. చట్ట రూపకల్పన ప్రజల నుంచి కూడా సూచనలు, సలహాలు స్వీకరిస్తామన్నారు.

**30 బేస్‌మెంట్లు సీలు, 200 మందికి నోటీసులు**

%బిల్డింగ్ బేస్‌మెంట్ల విషయంలో నిబంధనలు ఉల్లంఘించిన కోచింగ్ సెంటర్లపై ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ కఠిన చర్యలు తీసుకోనునన్నట్లు తెలిపారు. . ఇప్పటికే రాజేంద్రనగర్, ముఖర్జీ నగర్, లక్ష్మీ నగర్, ప్రీత్ విహార్‌లో ఉన్న బేస్‌మెంట్లను కలిగి ఉన్న 30 కోచింగ్ సెటర్లను సీజ్ చేశామని. మరో 200 కోచింగ్ సెంటర్లకు డీఎంసీ అధికారులు నోటీసులు పంపారని తెలిపరాఉ. ఈ ఘటనకు సంబంధించిన రిపోర్టును ఆరు రోజుల్లో సమర్పిస్తాం. ఈ ఘటనలో మున్సిపల్ అధికారులు దోషులుగా తేలితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.




## మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**టీ మీడియా, జులై 31, గోదావరిఖని ప్రతినిధి:**పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటాలని, వాటి సంరక్షణ చర్యలు చేపట్టాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ పేర్కొన్నారు. 75వ వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈచ్ వన్ ప్లాంట్ వన్ అనే నినాదంతో మొక్కలు నాటి సంరక్షించాలని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పోలీస్ అధికారులు,విద్యార్థిని, విద్యార్థులు కలిసి మొక్కలు నాటారు. వాతావరణ సమతుల్యతను కాపాడాలంటే విరివిగా మొక్కలను నాటాలని దీంతో కార్బన్ డయాక్సైడ్ తీసుకుని మనకు తిరిగి ఆక్సిజన్ అందించి ఆరోగ్యానికి ఉపకరిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే వాతావరణంలో వర్ష ప్రభావం, కాలుష్య నివారణ ఉండాలంటే ముఖ్యంగా చెట్లు ఉండాలన్నారు.మానవ మనుగడకు ప్రధానమైనది చెట్లు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ సి.రాజు,గోదావరిఖని ఏసీపీ రమేష్, పెద్దపల్లి ఏసిపి కృష్ణ,మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు,బెల్లంపల్లి ఏసీబీ రవికుమార్, టాస్క్ ఫోర్స్ సిఏసిపి మల్లారెడ్డి, సిసిఎస్సిపి వెంకటస్వామి, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏఆర్ ఏసిపి ప్రతాప్, సురేంద్ర ,ఏవో అశోక్ కుమార్, నగరపాలక కమిషనర్ శ్రీకాంత్, కమిషనరేట్, పరిధిలోని సీఐలు, ఎస్సైలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు దామోదర్, మల్లేశం, శ్రీనివాస్, మధు, వామనమూర్తి, సిఐలు ఇంంద్రసేనారెడ్డి,సంధ్యా,మనోజ్ కుమార్, పవన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణీకులకు గుడ్ న్యూస్




**- క్యూఆర్ కోడ్‌తో రైల్వే టిక్కెట్లు**

**టి మీడియా, జూలై 31,విజయవాడ:** ట్రైన్ టిక్కెట్ల కోసం ప్రయాణీకులు పడే పడిగాపులు ఇన్నీఅన్నీ కావు. సమయం కంటే ముందుగానే వెళ్లి టికెట్ కౌంటర్‌లో నిలబడాలి. అక్కడి ఉద్యోగులు డబ్బులను కౌంట్ చేసి చిల్లర చూసుకొని ఇచ్చి టికెట్లు తీసుకొని, ప్లాట్ ఫారం చూసుకొని ఇహ%ా% అప్పటికే రైలు వచ్చేసిందంటే పరుగులు తీస్తారు. ఇప్పుడు ఇలాంటి ఇబ్బందులేవీ లేకుండా, డిజిటల్ ఇండియాలో భాగంగా %ా%. ప్రయాణికులకు రైల్వే శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. సాధారణ టిక్కెట్ల చెల్లింపు కోసం క్యూఆర్ కోడ్‌ను ఉపయోగించవచ్చునని తెలిపింది. దీంతో పాటు టికెట్ కౌంటర్‌లో ఉద్యోగి నగదు లెక్కించేందుకు పట్టే సమయం కూడా ఆదా అవుతుంది. డిజిటల్ చెల్లింపుల ద్వారా ప్రజలు తక్కువ సమయంలో టిక్కెట్లను పొందుతారు. ఇప్పటికే దేశంలోని అనేక రైల్వే స్టేషన్లలో ఈ సేవ ప్రారంభమైంది. సికింద్రాబాద్ డివిజన్‌లోని సికింద్రాబాద్, హైదరాబాద్, కాజీపేట, బేగంపేట, వరంగల్, మంచిర్యాల, లింగంపల్లి, హైటెక్ సిటీ, జేమ్స్ స్ట్రీట్, మహబూబాబాద్, బెల్లంపల్లి, ఫతేనగర్ బ్రిడ్జి, సిర్పూర్ ఖగజ్‌నగర్, వికారాబాద్‌లోని 14 స్టేషన్లలోని 31 కౌంటర్లలో ఈ నగదు రహిత లావాదేవీ అమలు చేయబడుతుంది.



# సంక్షేమ హాస్టల్లకు సొంత భవనాలు నేర్పించాలి

**ఎస్ఎఫ్ఐ డిమాండ్**

**టీ మీడియా, జులై 31, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఉన్న బీసీ వసతి గృహాలు విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది మాట్లాడుతూ వనపర్తి జిల్లా వ్యాప్తంగా బీసీ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. నాగవరంలోని రేకులతో ఉన్న బీసీ వసతి గృహం వర్షాకాల ప్రభావంతో కారుతుంది. స్థలము బడ్జెట్ ఉన్న హాస్టల్ నిర్మాణం చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. జిల్లా వ్యాప్తంగా వసతి గృహాలలో మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక బయటకి వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. గదులలో ఫ్యాన్లు లేక రాత్రి మొత్తం జాగారం చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. హాస్టల్ వార్డెన్ లు సమయపాలన పాటించాలని,మెనూ అమలు చేయాలన్నారు. తక్షణమే హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని లేనియెడల విద్యార్థులను సమీకరించి ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని అన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరన్న నాయక్,కుమార్ పాల్గొన్నారు.

# మాజీ మంత్రి సబితామ్మకు క్షమాపణ

**-బి.ఆర్.ఎస్ మహిళా నాయకురాలు నందిమల్ల.శారద**



**టీ మీడియా, జులై 31, వనపర్తి బ్యూరో :** అసెంబ్లీ సాక్షిగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని దూషించిన ముఖ్యమంత్రికి మహిళల గౌరవం లేదని వెంటనే క్షమాపణ చెప్పాలని మాజీ కౌన్సిలర్,బి.ఆర్.ఎస్ మహిళా నాయకురాలు నందిమల్ల.శారద డిమాండ్ చేశారు.
చర్చకు సంబంధం లేకుండా వ్యక్తిగత కక్ష్యతో అక్కలను నమ్ముకుంటే ముంచుతారని, అక్కలను నమ్ముకుంటే బతుకు బస్ స్టాండ్ అనడం అంటే మహిళలందరిని అవమానించినట్లే అని ఈ వ్యాఖ్యలు ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వారికి తగదని ఆమె దుయ్యబట్టారు. ఎన్నో పార్టీలు మారిన రేవంత్ రెడ్డి ఒక్క పార్టీ మారిన సబితమ్మను విమర్శించడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది అని అన్నారు.మహిళా కంట కన్నీరు ఒలికితే రాజ్యలే పోయాయని తస్మాత్ జాగ్రత్త అని శారద హెచ్చరించారు. మహిళలకు ఇచ్చిన హామీలు ప్రతి మహిళకు 2500,గ్యాస్ సబ్సిడీ,యువతులకు స్కూటీలు,బాలింతలకు కె.సి. ఆర్ కిట్టు,స్వయం ఉపాధి అవకాశాలు అంటూ ఓట్లు దండుకుని ఒక్క హామీ కూడా అమలుపర్చకుండా మహిళలను అవమానపరిచింది నిజం కాదా అని ప్రశ్నించారు. 10ఎండ్లలో మహిళలను కంటిరెప్పలా కాపాడిన ఘనత కె.సి.ఆర్ గారికి దక్కిందని నేడు రాష్ట్రములో మహిళకు భద్రత లేదని, అత్యాచారాలు పెరిగిపోయాయని ఒక్కరోజు రాష్ట్రంలో మూడు లైంగిక దాడులు మహిళపై జరిగాయని వనస్థలిపురంలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ పై సామూహిక అత్యాచారం నల్గొండ జిల్లా శాలిగౌరారంలో దివ్యాంగ మహిళపై లైంగికదాడి ట్రావెల్స్ బస్సులో మహిళపై డ్రైవర్ లైంగిక దాడి జరుగుతుంటే చర్యలు తీసుకోకుండా ఉండడాన్ని శారద తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి అవమానానికి కొనసాగింపుగా డిప్యూటీ సి.ఎం భట్టి విక్రమార్క ఏ ముఖం పెట్టుకొని అసెంబ్లీకి వచ్చారని అనడాన్ని తీవ్రంగా ఖండిస్తూ వెంటనే సబితమ్మకు అసెంబ్లీలో బహిరంగంగా ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని నందిమల్ల.శారద డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**టీ మీడియా, జులై 31, వనపర్తి బ్యూరో :** ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచడంతో పాటు 24 గంటలు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం ఉదయం వనపర్తి జిల్లా మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న మౌలిక సదుపాయాలు, వైద్య సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్న పిల్లల వార్డు, ప్రసూతి వార్డు, శస్త్ర చికిత్సల వార్డు, ఎస్ ఎన్.సి. యు వార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో ఉన్న బెడ్ల వివరాలు, వివిధ రకాలైన రిజిస్టర్లను పరిశీలించారు. రోజుకు ఎన్ని ఒ.పి లు నమోదు అవుతున్నాయి. ప్రసవాలు ఎన్ని, ఇతర ఆసుపత్రులకు రేఫర్ చేసిన రిజిస్టరును పరిశీలించారు. 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలసి, ప్రైవేటుకు కాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు అధికంగా జరిపించే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఆర్.యం.ఒ డా. బంగారయ్య, గైనకాలజిస్ట్ డిపార్ట్మెంట్ హెడ్ డా. అరుణ కుమారి, వైద్య సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన సీపీ..



**టీ మీడియా, జులై 31, మంచిర్యాల :** జైపూర్ సబ్ డివిజన్ పరిధిలోని జైపూర్ పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న సీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను సందర్శించి పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేయడం జరిగింది.పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పనితీరు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. బ్లూ క్లోట్స్ సిబ్బందితో మాట్లాడి డయల్ 100 కాల్స్ కి స్పందించి, వారు సంఘటన స్థలానికి చేరుకొన్న టైం వివరాలు ట్యాబ్ లో చెక్ చేశారు. సీపీ వెంట మంచిర్యాల డీసీపీ భాస్కర్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు ఉన్నారు.

## కామేశ్వరి దేవికి చీర, సారే సమర్పణ



**టీ మీడియా, జూలై 31, మహానంది:** మహానంది పుణ్యక్షేత్రంలో వెలిసిన శ్రీ కామేశ్వరి దేవి అమ్మవారికి ఆషాఢ బహుళ ఏకాదశి పండుగ సందర్భంగా బుధవారం ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన శ్రీ బాలాజీ సేవా ట్రస్ట్ అధ్యక్షుడు ధనుంజయ రెడ్డి, కార్యదర్శి అమరావతి ఆధ్వర్యంలో వైభవంగా లోక కళ్యాణార్థం అమ్మవారికి చీరె, సారె కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ముందుగా గరుడనంది ఆలయం వద్ద ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన 600 మందికి పైగా భక్తుల ర్యాలీని ఆలయ కార్యనిర్వహణాధికారి నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి దంపతులు జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం ఓంకార నామ సంకీర్తనలు, కోలాటాలు,భజనలు, శివనామస్మరణలతో ఆలయ మాడ వీధుల గుండా ప్రదక్షిణగా వచ్చారు.మహానంది క్షేత్రం అంతయూ బాలాజీ సేవా సమితి సభ్యులు, భక్తులచే శివనామ స్మరణలతో మారుమ్రోగింది. అనంతరం మహానంది ఆలయంలోనికి సేవా సమితి వారు భక్తిశ్రద్ధలతో వచ్చి మహానందీశ్వరస్వామి, కామేశ్వరీ అమ్మవార్లకు వివిధ రకాల వస్త్రాలు, సౌభాగ్య ద్రవ్యాలు, పట్టుబట్టలను ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి దంపతులు, వేదపండితులు, ప్రధానార్చకులు, అర్చకుల సమక్షంలో సమర్పించినారు. భక్తులు అమ్మవారికి సారే సమర్పించిన అనంతరం అమ్మవారి కి కుంకుమార్చన పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### రామాంజనేయులు దినవారాలలో పాల్గొన్న

**-ఏఐపీసీ స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి**



**టీ మీడియా, జులై 31, వనపర్తి బ్యూరో :** గోపాల్పేట మండలం జయన్న తిరుమలాపూర్ గ్రామానికి చెందిన రామాంజనేయులు గత కొన్ని రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకున్న జిల్లెల ఆదిత్య రెడ్డి వారి ఫొటోకి పూలమాల వేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ మీడియాలో అగ్రగ్రామిగా ఉన్న,
స్పాట్ న్యూస్ స్పీడ్‌గా అందించే టీ-మీడియాలో
పనిచేయడానికి , జిల్లా, నియోజక వర్గ, మండల
ఇంచార్జీలు , విలేకరులు కావలెను.
విలేకరులు
కావలెను.
Regd. No. 100/20
T MEDIA
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
కొత్తవారికి అవకాశం ఉంటుంది.
ఆసక్తి కలవారు తమ వివరాలను క్రింది నెంబర్లకు పంపండి
8500515365, 7382990365, 8919710365

## ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన

**-వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్పిఆర్డీ ఇండియా**



**టీ మీడియా, జులై 31, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లాకు కొత్త ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన గిరిధర్ కి శుభాకాంక్షలు చెప్పిన వనపర్తి జిల్లా వికలాంగులు.ఎస్పీ మాట్లాడుతూ వికలాంగులము అని బాధ పడకుండా ధైర్యంగా ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలి మీకు తోచిన చిన్నపాటి ఉపాధినీ చూసుకొని సిరబడాలని సూచించడం జరిగింది. అనంతరం వినతిపత్రం సమర్పించిన వికలాంగుల హక్కుల జాతీయ వేదిక వికలాంగులను కించవలసిన స్మిత సబర్వాల్ పై చర్యలు తీసుకోవాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్పిఆర్డీ ఇండియ జిల్లా అధ్యక్షుడు అది జనార్ధన్ డిమాండ్ చేయడం జరిగింది.వికలాంగుల రిజర్వేషన్ గురించి ఉన్నత హోదాలో ఉన్న అధికారిగా వారు మాట్లాడటం అంటే భారత రాజ్యాంగం ప్రకారం కేటాయించిన రిజర్వేషన్ విధానాన్ని కించపరిచే విధంగా మాట్లాడడం పై వెంటనే ప్రభుత్వం ఈమెపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వంలో సీనియర్ అధికారిగా పనిచేస్తూ,ప్రభుత్వ పాలసీ కి వ్యతిరేకం మాట్లాడటం అంటే ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించడమే అని అన్నారు. ఐఏఎస్ అధికారుల రూల్స్ ను ఉల్లంగించడం వలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోడ్ అఫ్ కండక్ట్ కు వ్యతిరేకంగా మాట్లాడిన వారిపై చర్యలు తీసుకోవాలి అని అన్నారు. దివ్యంగుల చట్టం ప్రకారం, అవమానకరమైన వాక్యాలు చేసిన వారి పై కఠినంగా చర్యలు తీసుకోవాలని లేనిచో వికలాంగుల సంఘాలతో తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజు, జిల్లా కార్యదర్శి విజయ్, మహిళా కార్యదర్శి అన్నపూర్ణ, సహాయ కార్యదర్శి రంలి,వనపర్తి టౌన్ కార్యదర్శి సుశీల, పానగల్ మండల అధ్యక్షురాలు గోవిందమ్మ, వనపర్తి టౌన్ అధ్యక్షురాలు మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్రూమ్స్ నిర్మాణాలను పరిశీలన చేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**టీ మీడియా, జులై 31, వనపర్తి బ్యూరో :** నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్స్ కోసం కలెక్టర్ తో మాజీ మంత్రి భేటీ మంగళవారం భేటీ అయిన తరువాత బుధవారం క్షేత్రస్థాయిలో డబల్ బెడ్ రూమ్స్ నిర్మాణాల పరిశీలించారు. నిరంజన్ రెడ్డి పెబ్బేరు మండలం పాతపల్లి,గుమ్మడంలలో తన హయాములో మంజూరు చేయించిన పాతపల్లీలో 50,గుమ్మడంలో 100 డబల్ బెడ్ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గజ్వేల్ తర్వాత కె.సి.ఆర్ ని ఒప్పించి అత్యధిక డబల్ బెడ్ రూమ్స్ మంజూరు చేయించిన అన్నారు. అందులో భాగంగా గుమ్ముడం 100ఇండ్లకు గత ప్రభుత్వంలో పూర్తి స్థాయిలో నిధులు మంజూరు చేయించి కాంట్రాక్టర్ వెంటపడి పూర్తి చేయించామని చిన్న చిన్న మైనర్ పనులు మిగిలిపోయిన దశలో ఉన్నాయని అదేవిధంగా పాతపల్లి గ్రామములో 50ఇండ్లను నిధులు మంజూరు ఇచ్చి స్లాబ్ వరకు పూర్తి చేసామనికాని నేటి ప్రభుత్వం మంజూరు ఉన్న బిల్లులు విడుదల చేయక అలసత్వం చేయడం వల్ల అవి నిరుపయోగంగా మారాయని అన్నారు.
ఇట్టి విషయాన్ని తాను కలెక్టర్ తో భేటీ అయి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట తో సహా వివరించడం జరిగిందని నిరంజన్ రెడ్డి అన్నారు.కాబట్టి వెంటనే ప్రభుత్వం స్పందించి నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న బిల్లులు మంజూరు చేసి అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్స్ నిర్మాణాలు పూర్తి చేయాలి అని డిమాండ్ చేశారు. నిరంజన్ రెడ్డి వెంట దిలీప్ రెడ్డి,పాతపల్లీ గోవిందు గ్రామ బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కుల గణనపై లోక్‌సభలో రచ్చ రచ్చ

**-ఠాకూర్ వ్యాఖ్యలపై రగడ**



**టి మీడియా, జూలై 31,ఢిల్లీ:**రాహుల్‌గాంధీని ఉద్దేశించి లోక్‌సభలో కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలపై రగడ జరిగింది. తన కులం ఏదో తెలియని వ్యక్తి కులగణన గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు అనురాగ్ ఠాకూర్. తనను సభలో ఎన్నిసార్లు అవమానించినా భాధపడనని , తప్పకుండా కులగణన అమలు చేసి చూపిస్తామన్నారు రాహుల్‌గాంధీ.పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు వాడివేడిగా కొనసాగుతున్నాయి. లోక్‌సభలో వివక్ష నేత రాహుల్‌గాంధీ , కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. దళితులు , ఓబీసీలపై కాంగ్రెస్ నేతలు కపటప్రేమ చూపిస్తున్నారని తీవ్ర విమర్శలు చేశారు కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్. కులగణన పేరుతో రాహుల్‌గాంధీ రాజకీయం చేస్తున్నారని విమర్శించారు.రాహుల్‌గాంధీపై అనురాగ్ ఠాకూర్ తీవ్ర విమర్శలు చేశారు. తన కులం గురించి తెలియని వ్యక్తి కులగణన గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో రాజీవ్‌గాంధీ పార్లమెంట్ లోనే ఓబీసీ రిజర్వేషన్లను వ్యతిరేకించారని అన్నారు అనురాగ్ ఠాకూర్.అనురాగ్‌ఠాకూర్ వ్యాఖ్యలతో సభలో తీవ్ర గందరగోళం చెలరేగింది. విపక్ష సభ్యులు కేంద్రమంత్రి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ సాక్షిగా తనను కేంద్రమంత్రి అవమానించారని రాహుల్‌గాంధీ మండిపడ్డారు. అయినప్పటికి తనకు అనురాగ్‌ఠాకూర్ క్షమాపణలు చెప్పాల్సిన అవసరం లేదన్నారు.అయితే తాను రాహుల్‌గాంధీ పేరును సభలో ప్రస్తావించలేదన్నారు అనురాగ్‌ఠాకూర్. తన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు ఎందుకు ఉలిక్కిపడుతున్నారని ప్రశ్నించారు. మరోవైపు అగ్నిపథ్ పథకంపై కూడా సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేశ్‌యాదవ్‌తో కూడా అనురాగ్‌ఠాకూర్‌కు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది.

## ఊహించని అత్యంత బాధాకరమైన విపత్తు : సీఎం విజయన్



**టీ మీడియా, జులై 31 వయనాడ్:**లో కొండచరియలు విరిగిపడిన ప్రాంతంలో సహాయక చర్యలు పూర్తి స్థాయిలో కొనసాగుతున్నాయని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు. ఇప్పటి వరకూ 144 మృతదేహాలను వెలికి తీసినట్లు ప్రకటించారు. కొండచరియలు విరిగిపడిన ఘటనపై సీఎం మాట్లాడారు. ఇది ఊహించని, చాలా బాధాకరమైన విపత్తు అని పేర్కొన్నారు. 'వయనాడ్‌లో సహాయక చర్యలు పూర్తి స్థాయిలో కొనసాగుతున్నాయి. ఇది ఊహించని, అత్యంత బాధాకరమైన విపత్తు. రెస్క్యూ బృందాలు ఇప్పటి వరకూ 144 మృతదేహాలను వెలికితీశారు. అందులో 79 మంది పురుషులు, 64 మంది మహిళలు ఉన్నారు. ఇంకా 191 మంది గల్లంతయ్యారు. వారి కోసం గాలింపు ప్రయత్నాలు సాగుతున్నాయి. విపత్తు ప్రాంతం నుండి వీలైనంత ఎక్కువ మందిని తరలించేందుకు రెస్క్యూ టీమ్ శ్రమిస్తోంది. రక్షించిన వారికి అవసరమైన వైద్య చికిత్సను అందిస్తున్నాం' అని సీఎం పినరయి విజయన్ తెలిపారు.

టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ
GST IN - 36FDKPS 1308PZX
అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్
- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్
T MEDIA
tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter
ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం
దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :
8919710365 కు కాల్ చేయండి

మార్కెటింగ్‌లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్ పని చేయుటకు కావలెను
టీ మీడియా లోని ప్రింట్ /ఈ పేపర్ /పెళ్లి పందిరి /ఆన్లైన్ విభాగం /ఎలక్ట్రానిక్ విభాగం ల లో (టోటల్ తెలుగు మీడియా) మార్కెటింగ్ లో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్.. (30నుండి 40శాతం )కమిషన్ బేసిక్ పై పని చేయూటకు ఆసక్తి ఉన్నవారు 8500515365 కి పంపగలరు. అవసరం అయిన శిక్షణ ఇస్తాము. నెలకు కనీసం గా రు 20వేలు ఆదాయం పొందే అవకాశం ఉంటుంది.
తమ వివరాలు :
పేరు :..............................
ప్రస్తుత నివాసం :..............చదువు :..............
సెల్ నెంబర్ :..............................